తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
18 మే 2024
సంపుటి : 01
సంచిక : 349
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

## ఇండియా కూటమి బలహీనతే మా బలం

- రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు
- అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి
- బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి
- యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

తరంగాలు-లక్నో,

రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. -మిగతా 2 లో







## కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో కేసులు

- ఆమె ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్
- తీహార్ జైలులో కవితతో భేటీ

తరంగాలు-న్యూఢిల్లీ,

లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్...' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు -మిగతా 2 లో



## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ హాల్‌టిక్కెట్ల విడుదల

హైదరాబాద్,

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 3వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మ. 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు -మిగతా 2 లో

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

- సచివాలయంలో సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం
- రుణమాఫీ, విభజన అంశాలతో పాటు పలు సమస్యలపై చర్చ



తరంగాలు-హైదరాబాద్,

కొద్ది రోజుల విరామం తరవాత తెలంగాణ మంత్రి వర్గం శనివారం సమావేశం అవుతోంది. పార్లమెంట్ ఎన్నిక లనేపథ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. కోడ్ కారణంగా ఏ పనీ చేయలేక పోయారు. ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు సిఎం రేవంత్, మంత్రులు సచివాలయం నుంచి తమ విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం జరుగనుంది. ఇందులో ప్రధానంగా రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నారు. . ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్.. ఇప్పటికే అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల -మిగతా 2 లో

## నాలాగే ఇప్పుడు రాహుల్‌ను ఆదరించండి



- రాయబరేలితో అనుబంధం విడదీయలేనిది
- ఇందిర నుంచి మమ్ములను ఆదరించారు
- మీ ప్రేమకు సదా రుణపడి ఉంటాం
- బరేలి ప్రచారంలో సోనియా పిలుపు

తరంగాలు-రాయబరేలి,

తనను గతంలో ఆదరించినట్లుగానే తన తనయుడు రాహుల్‌ను కూడా రాయబరేలి ప్రజలు ఆదరించాలని, అతను మీ వెన్నంటి ఉంటాడని రాయబరేలి ప్రజలకు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకీలక అభ్యర్థన చేశారు. నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించినట్టే తన కుమారుడు రాహుల్ గాంధీని కూడా అక్కున చేర్చుకోవాలని కోరారు. ప్రజల ఆశలను రాహుల్ ఏమాత్రం వమ్ము చేయరని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి సోనియాగాంధీ రాయబరేలిలో శుక్రవారంనాడు ప్రసంగించారు. సోనియాగాంధీతో -మిగతా 2 లో



## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలి

-వెంకట్రామి రెడ్డి బహిరంగా డబ్బులు పంచారు
-సిఇవో వికాస్ రాజుకు రఘునందన్ ఫిర్యాదు

హైదరాబాద్,

లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు సీఈఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు -మిగతా 2 లో

## రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

- సుప్రీం నిర్ణయాన్ని తప్పు పట్టడం దారుణం
- న్యాయవ్యవస్థను రాజకీయాల్లోకి లాగరాదు
- కేజ్రీవాల్‌కు బెయిల్‌పై షా వ్యాఖ్యలు అనుచితం



తరంగాలు-న్యూఢిల్లి,

జకీయాల్లో అధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పార్టీలు అన్నీ పని చేస్తున్నాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. విభిన్నంగా ఎదిగిన బిజెపి కూడా ఇప్పుడు అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. అన్నా హజారే మద్దతులో అవినీతి వ్యతిరేకతే -మిగతా 2 లో

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ హాల్‌టికెట్ల విడుదల

(మొదటి తరువాయి)

సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు నేరుగా ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఫొటో, సంతకం, పేరు, మీడియంతో పాటు ఏయే సబ్జెక్టులు రాస్తున్నామో వాటిని గమనించాలి. వాటిలో ఏవైనా తప్పులు ఉంటే తక్షణమే సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలి. హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్ సంతకాలు లేకపోయినప్పటికీ పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఇంటర్ బోర్డు చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేసింది.

## కవితపై రాజకీయదురుద్దేశ్యంతో కేసులు

(మొదటి తరువాయి)

రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టివ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఅరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఅరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టిన తలవంచకుండా పోరాటం చేస్తాం. మొండిగానే పోరాడుతామని కవిత చెప్పారు

## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలి

(మొదటి తరువాయి)

తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించాశారు. ఈ ఎన్నికల్లో ఒక్కో ఓటర్‌కు ఆయన రూ. 500లు పంపిణీ చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పోలింగ్ బూత్‌ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారని.. అందులో డబ్బులు దొరికాయని అన్నారు. సీపీ సిద్దిపేట, ఎస్పీ మెదక్‌కు సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో హరీష్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ. 84లక్షలు 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. రూ. 84లక్షల డబ్బులను ఃఖా అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఖాతాలో వేసి డిస్‌క్వాల్గి÷ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఎఫ్ఐఆర్‌లో వెంకట్రామిరెడ్డిని ం5గా చేర్చారని.. ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని రఘునందన్ రావు తెలిపారు..

## వడ్లు కోనుగోలు పక్రియ వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తరంగాలు/ మహబూబాబాద్



జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ డేవిడ్ డిపాల్టర్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం 2021 -21 రబి కాలంనకు సంబంధించిన మిల్లులు డి ఫాల్ట కావడం వలన వారు కట్టవలసిన( 25% )పెనాల్టికి సంబంధించి బ్యాంకు గ్యారెంటీ కట్టమని ఆదేశించారు. జిల్లాలో వడ్లు కొనుగోలు పక్రియ వేగవంతం చేయగలరని సంబంధిత మిల్లర్లకి సూచించారు . అకాల వర్షం నుండి దాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. 2023 -24 సంబంధించిన సీఎంఆర్ డెలివరీస్ ను వేగవంతం చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి యం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

(మొదటి తరువాయి)

'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్లు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారంనాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)



బదిలీ సమస్యను పరిష్కరించాలన్నారు సీఎం రేవంత్. క్లిష్టమైన అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని అనుకుంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీని కోసం రూ. 34 వేల కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని అంచనా. రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై రేవంత్‌కు క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఆ దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినేట్ లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు. అలాగే కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపైనా చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఈ విషయంలో అస్సలు పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల పాలన అనంతరం ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను హడావుడిగా అమలు చేశారు. ఆ పథకాల అమలు తీరుపైనా కేబినెట్ లో చర్చించే అవకాశాలు ఉన్నాయి. లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు చర్చించనున్నారు. అలాగే నెరవేర్చాల్సిన హామీలు.. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిపైనా మంత్రులతో .. కేబినెట్ భేటీ అనంతరం రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

# రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

(మొదటి తరువాయి)

అంశంగా రాజకీయాల్లో అడుగు పెట్టిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా తన మూలాలను మరచిపోయారు. అవినీతి కాంగ్రెస్ అంటూ విమర్శించిన కేజ్రీవాల్ ఇప్పుడు అదే కూటమి లో చేరిపోవడమే గాకుండా...ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అంతేకాదు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ చర్యలను ఇప్పుడు సామాజికవేత్త అన్నాహజారే కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవినీతికి అంటకాగే వారిని పాలన నుంచి దూరం పెట్టాలని పిలుపు నిచ్చారు. అయినా కేజ్రీవాల్ తన పద్దతిని మార్చుకోలేదు. తన సిద్దాంతానికి విరుద్దంగా అవినీతి పార్టీలతో జతకట్టారు. ఆయన సిఎం కావడానికి ఉపయోగపడ్డ అవినీతి రహిత విధానాలను పక్కన పెట్టారు. మోడీని ఢీకొట్టాలి..ప్రధాని పదవిని చేపట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అవినీతి ఊబిలో ఇరుక్కుపోయారు. లిక్కర్ కేసులో పీకల్లోతు కూరుకుపోయి..తీహార్ జైలుకు వెళ్లారు. అంతకుముందు ఇడి విచారణను కూడా ధిక్కరించారు. అయితే మోడీ ఎప్పటినుంచో కేజ్రీవాల్‌ను బొక్కలేయడానికి చూస్తున్నారు. ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. ఇక లిక్కర్ కేసులో దొరకడం ఆలస్యం ఇడిని ప్రయోగించి బొక్కలో వేయించారు. ఎన్నికల్లో ఎక్కడా ప్రచారం చేయకుండా పోయిన తరుణంలో సుప్రీం దయతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా పూర్వ నేపథ్యం. ఇప్పుడు తాజాగా కొన్ని ఘటనలు చోటుచేసు కున్నాయి. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చాక ..ఓ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక తాను జూన్1న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రకటించారు. దీనిని తాజాగా ఇడి కూడా సుప్రీంలో సవాల్ చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను పట్టించుకోబోమని కూడా సుప్రీం తేల్చింది. తాము అన్నీ ఆలోచించే బెయిల్ ఇచ్చామని చెప్పింది. ఇదే విషయంలో కేంద్ర హోంమత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు గుజరాత్‌లో మంత్రిగా ఉన్న వ్యక్తి మోడీతో కలసి దేశంలో ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. హోంమంత్రిగా ఉన్న అమిత్ షా కేజ్రీవాల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుపట్టేలా వ్యాఖ్యలు చేసింది. అధికారం, పార్టీ బలం చూసుకొని షా అదుపు లేకుండా మాట్లాడడం విస్మయానికి గురిచేస్తోంది. కేంద్రంలో బాధ్యత గల పదవిలో ఉంటూ దేశ ప్రధానికి కుడి భుజంగా పేరున్న అమిత్ షా ఏకంగా సుప్రీం కోర్టు ఆదేశాలు, తీర్పునే ప్రశ్నించే విధంగా మాట్లాడడం పట్ల న్యాయరంగ నిపుణులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలపై అమిత్ షా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం ఆయన అధికార అహానికి నిదర్శనంగా ఉందనే వ్యాఖ్యలూ వెల్లువెత్తుతున్నాయి.

# నాలాగే ఇప్పుడు రాహుల్‌ను ఆదరించండి

(మొదటి తరువాయి)

పాటు ఆయన కుమారుడు, రాయబరేలి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంకగాంధీ కూడా ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.
చాలా కాలం తర్వాత మీ మధ్యకు రాగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఎంపీగా మీకు సేవలందించే అవకాశం నాకు కలిగించారు. నా జీవితంలో ఎప్పటికీ దీన్ని మరిచిపోలేను. గత వందేళ్లుగా ఈ గడ్డతో మా కుటుంబ అనుబంధం వేళ్లూనుకుని ఉంది. ఈ అనుబంధం గంగాజలంలా స్వచ్ఛమైనది. అవధ్, రాయబరేలిలో రైతుల ఆందోళనతో ఈ అనుబంధం మొదలైందని సోనియాగాంధీ పేర్కొన్నారు. రాయబరేలి ప్రజలు, మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ ద్వారా తాను నేర్చుకున్న పాఠాలే తన పిల్లలైన రాహుల్ గాంధీ,



ప్రియాంకగాంధీకి నేర్పానని చెప్పారు. రాయబరేలి ప్రజలకు ఇందిరాగాంధీ హృదయంలో ప్రత్యేక స్థానం ఉండేదని, ఆమె పనితీరును తాను చాలా దగ్గర నుంచి పరిశీలించానని, ఇక్కడి ప్రజలంటే ఆమెకు ఎనలేని అభిమానం ఉండేదన్నారు. ఇందిరాంగాంధీ నుంచి నేర్చుకున్న పాఠాలనే తాను తన పిల్లలకు చెప్పానని తెలిపారు. అందరినీ గౌరవించడం, బలహీనులను పరిరక్షించడం, ప్రజల హక్కులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి పోరాడటం, ఎలాంటి భయాలకు తావీయకుండటం వంటి పాఠాలు వారికి నేర్పానని చెప్పారు. రాయబరేలి ప్రజల ప్రేమ కారణంగా తనకు ఒంటరిగా ఉన్నాననే భావన ఎప్పుడూ కలగలేదని సోనియాగాంధీ అన్నారు. 'ఈరోజు నా కుమారుడిని మీ చేతుల్లో పెడుతున్నాను. అతన్ని ఆదరించండి. నన్ను ఎలా ఆదరించాలో నా కుమారుడిని కూడా గుండెల్లో పెట్టుకోండి. రాహుల్ మీ ఆశలను వమ్ము చేయడు' అంటూ సోనియాగాంధీ భావోద్వేగానికి గురయ్యారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం పోటీ చేస్తున్న రాయబరేలి నియోజకవర్గానికి సోనియాగాంధీ 2004 నుంచి వరుసగా నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలిలో పోలింగ్ జరుగనుంది.

తరంగాలు Tharangalu Daily News Paper

## స్ట్రాంగ్ రూమ్ల వద్ద మూడంచెల భద్రతను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ నలువైపులా కేంద్ర పోలీస్ బలగాలు, జిల్లా ఆర్మ్ డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచెల భద్రతతో పాటు నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్టమైన రక్షణ వుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు కూడా తావు లేకుండా పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ... సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి

-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ
-ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం
-ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ వి.పి గౌతమ్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ కు, తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలియాల్సిన అవసరం ఉందని, ఈ దృష్ట్యా ఓటర్ స్లిప్పుల పంపిణీ, నమోదైన ప్రతి ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బిఎల్ఓ ద్వారా చేపట్టాలని, ప్రతిరోజు సాయంత్రం అరు గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని, ఏవేని చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే, వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి విడత శిక్షణ ఈ నెల 20న, రెండో విడత శిక్షణ ఈనెల 26న చేపట్టబడునని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రి తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి, అక్కడే బస చేయాలన్నారు. రిసిప్షన్ కేంద్రం నల్గొండ లోని నాగార్జున కళాశాలలో ఉంటుందని, ఈ నెల 27న పోలింగ్ పిమ్మట నేరుగా రిసిప్షన్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్ తో వెళ్లాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 15 రూట్లు, ప్రతి రూటుకు రూట్ ఆఫీసర్ ని నియమించామన్నారు. తహశీల్దార్లు సెక్టార్ అధికారులుగా, నయాబ్ తహశీల్దార్లు ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ఆర్ఐ లు ప్రత్యేక వీడియో టీమ్ లుగా నియమించినట్లు, శుక్రవారం నుండే తమ విధుల నిర్వహణ చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రత్యేక వీడియో టీమ్ కు వీడియోగ్రాఫర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్, ఆర్డీవోలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, ఓటింగ్ విధానం, చేయదగినవి, చేయకూడని పనులపై ఫ్లెక్సీ రూపొందించి, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతించవద్దని ఆయన అన్నారు. ఇండిలిబుల్ ఇంక్ ఎడమచేతి మధ్య వ్రేలుకు పెట్టాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలన్నారు. ప్రతిరోజు తహసీల్దార్ కనీసం 20 ఫైళ్లు సమర్పించాలన్నారు. రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ స్లాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, అనురాధ బాయి, రాంబాబు, సత్యనారాయణ, ఓఎస్డీ నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

మే నెల 27 న జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వా ళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులతో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అధిష్టానం నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల వలే పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని దిశా నిర్దేశం చేసినారు. అదే విధంగా ప్రతి మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో, అనుబంధ సంఘ అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో, గ్రామ కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నద్ధం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, గాలి దుర్గారావు, కొమ్మినేని భూక్యా బాలాజి, మాలోత్ మంగిలాల్ నాయక్, తలారి చంద్రప్రకాష్, స్వర్ణ నరేందర్, కాపా సుధాకర్, శివ వేణు, కాసర చంద్రశేఖర రెడ్డి తదితర మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సౌరం బెన్ని మరణం తీరని లోటు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ వర్ధన్నపేట నియోజకవర్గం సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సౌరం రాజు తండ్రి సౌరం బెన్ని గురువారం సాయంత్రం మృతి చెందారు ఇట్టి విషయం ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్ సమాచారం తెలుపగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విచ్చేసి పూలదండ వేసి కుటుంబాన్ని ఓదార్చారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని ఈ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌరం టోనీ. కోగిల సుధాకర్ . తదితరులు పాల్గొన్నారు

## ఘోరం... ఆస్తికోసం అమ్మ అంత్యక్రియలు నిలిపివేత.

**తరంగాలు-సూర్యాపేట**



సూర్యాపేటలో అమానవీయ ఘటన జరిగింది. ఆస్తికోసం అమ్మ మృతదేహానికి అంత్యక్రియలు చేయకుండా కర్కోటక బిడ్డలు నిలిపివేశారు. లక్ష్మమ్మ (80) అనారోగ్యంతో చనిపోగా ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు 21 లక్షల రూపాయలు ఆస్తి , 20తులాల బంగారం పంచుకోవడానికి పోటీపడ్డారు. గ్రామ పెద్దల వద్ద పంచాయతీ పెట్టారు. ఈ తంతు తేలక పోవడంతో రెండు రోజులుగా మృతదేహం ఇంట్లోనే ఉంది. దహన సంస్కారాలు ఆలస్యం చేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు.

# కల్లు పారుతున్న తాడిచెట్టు నరికేసిన సింగిరెడ్డి కొమురయ్య..





**తరంగాలు /సంగెం**

మండలంలోని మొండ్రాయి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడైన మడుత శ్రీనివాస్ సూరయ్య కి నార్లవాయి శివారులో కల్లు పారుతున్న మొదలుతాడు ఉంది రోజూ 30సీసాల కల్లు పారుతుంది ఎప్పటిలాగే తాడుమెర వేయడం కోసం తాటి వద్ద వెళ్లే సరికి కల్లు పారే తాడి చెట్టును ముక్కలు ముక్కలుగా నరికి పడి ఉన్న దృశ్యం చూసి హతాశుడై నాకు అన్నం పెట్టే చెట్టును ఎవరిలా నరికేసారని ఒక్కసారిగా బోరున విలపించారు ఈ దృశ్యం అక్కడున్న పలువురిచే కంటతడిపెట్టించింది తాడు నరికింది ఎవరని ఆరాతీయగా నార్లవాయి గ్రామానికి చెందిన సింగిరెడ్డి కొమురయ్య సాయిలు అని తెలిసింది అతనిని వెంటనే పెద్దమనుషుల దగ్గరకు పిలిపించి అడుగగా సదరు సింగిరెడ్డి కొమురయ్య బాధితుడైన మడుత శ్రీనివాస్ ను మిగతా గౌడ కులాన్ని నానా దుర్భాషలాడుతూ ఏం పీకుతర్ర మీరు నేనే తాడు నరికినా ఇంకా నరుకుతా మీ దిక్కున్నకాడ చెప్పుకోండి ఎవ్వడొచ్చి నాయేంపీకరు అంటూ అక్కడి నుండి నోటికొచ్చినట్టు తిట్టుకుంటు వెళ్లాడు తాటిచెట్టు నరికివేత విషయంలో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గౌడ సంఘం అనుమతిగాని, ఎక్సైజ్ అధికారుల అనుమతి గాని తీసుకోకుండా కల్లు పారుతున్న చెట్టును నరకివేసిన నిందుతుడిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని ఇంకోసారి ఇంకెవరూ ఇలా తాటి నరివేతలు చేయకుండా కులవృత్తిని నమ్ముకొని జీవించే గీతా కార్మికుల పొట్టలు కొట్టకుండా చూసి బాధిత మడుత శ్రీనివాస్ కు తగు న్యాయం చేయగలరని గౌడ కులస్తులు విజ్ఞప్తి చేసారు ..

## నేడు పొద్దుతిరుగు కొనుగోళ్లు ముగింపు


**- పీఏసీఎస్ సీఈఓ వాసు**

**తరంగాలు- బెజ్జంకి**



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ యందు పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోళ్లు నేడు ముగియనున్నట్టు సీఈఓ వాసు శుక్రవారం తెలిపారు. పొద్దుతిరుగుడు సాగు చేసిన రైతులు కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని వాసు సూచించారు.

# పాఠశాలల పున: ప్రారంభానికి ముందే మౌలిక వసతుల కల్పన పూర్తి...





**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..**
**-అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సీఎస్ శాంతి కుమారి సమీక్ష...**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మండల సమాఖ్య లచే ఏకరూప దుస్తుల తయారీ చేయించి వచ్చే జూన్ 10లోగా విద్యార్థులకు అందించే చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, డిఎస్ డిఓ సంధ్యారాణి, డి సి సి ఓ శివ ప్రసాద్ రెడ్డి, కాలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

**వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ..**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఉన్నప్పటికీ రికార్డు సమయంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాల్సి ఉందని, వీటిని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. 5 రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశామని, వీటిని త్వరితగతిన కొనుగోలు దారులకు అప్పగించాలని, గోడౌన్ల నుంచి త్వరితగతిన ధాన్యం తరలింపు పూర్తి కావాలని సీఎస్ సూచించారు..

# స్ట్రాంగ్ రూంలను తనిఖీలు చేసిన ఏ ఆర్ ఓ....




**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని లోక్ సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను ఏ ఆర్ ఓ/ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం తనిఖీ చేశారు. 15- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 106 -వరంగల్ (తూర్పు) శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా సాధారణ తనిఖీలలో భాగంగా ఏ ఆర్ ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో తహశీల్దార్ ఇక్బాల్ ఆర్ ఐ జలపతి రెడ్డి భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకతీయ యూనివర్శిటీ గ్రాడ్యుయేట్స్ ని ఓటు అభ్యర్తించిన స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు...





**వరంగల్ జిల్లా బ్యూరోతరంగాలు**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు ఉప ఎన్నికలలో భాగంగా సైకిల్ యాత్ర చేస్తూ కాకతీయ విశ్వవిద్యాలయంలో, కాకతీయ డిగ్రీ , పీజీ కళాశాలలో పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. సీరియల్ నెంబర్ 37 కి మొదటి ప్రాధన్యత (1) ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. పట్టభద్రుల నాలుగు లక్షల పై చిలుకు ఉన్న ఓటర్ జాబితాలో బీసీలు 75% ఉన్నారని మన ఓటు మనమే వేసుకొని బీసీల రాజ్యాధికారం సాధించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాకతీయ యూనివర్శిటీ పట్టభద్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగ చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు

**తరంగాలు- రామారెడ్డి**



మండలంలోని రామారెడ్డి పరిసర ప్రాంతంలో గల రంగ చెరువు అలుగు తెగిపోవడంతో, మరమ్మతు కోసం రూ 4 లక్షలు మంజూరైనట్లు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ను కలిసిన సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఆనాడు మరమత్తు కోసం రైతుల పక్షాన పోరాడిన, బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్పందించలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేయించామని, వచ్చే నెలలో టెండర్ పిలిచి, వర్షాకాలంలోపు పనులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.

# రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించండి...




**-రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించండి...**
**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే..**
**-క్షేత్రస్థాయిలో నయీమ్ నగర్ నాల పరిశీలన...**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం నయీం నగర్ నాలాను కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కొనసాగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ నాలా కు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాల్సి ఉన్నందున 3-4 రోజుల్లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రెసిడెన్సీ స్కూల్ నుండి డబ్బాల బ్రిడ్జి వరకు రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సర్వే పూర్తి ఐన తర్వాత రిటైనింగ్ వాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపిన కమీషనర్ ఇందుకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి నాలా హద్దులకు చెందిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని ఇట్టి పరిధి లో ఉన్న కోర్టు కేసుల గురించి టౌన్ ప్లానింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న ఆర్డిఓ దత్తు డి సి పి ప్రకాష్ రెడ్డి బల్దియా ఈఈ రాజయ్య ఇరిగేషన్ ఈ ఈ ఆంజనేయులు ఇరిగేషన్ డి ఈ ఈ హర్షవర్ధన్ హన్మకొండ తహశీల్దార్ విజయ్ కుమార్ స్మార్ట్ సిటీ పి ఏం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ కార్మికులకు పెరిగిన 12 శాతం అమలు చేయాలి

**-శివారపు శ్రీధర్**

**తరంగాలు/కేసముద్రం/**



తెలంగాణ హేమాలి ఆండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుక్రవారం మార్కెట్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం హమాలి యూనియన్ అధ్యక్షులు మిట్టకడుపుల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి శివారపు శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ పరిధిలోని కార్మికులకు జరిగిన వేతనాలు అమలు చేయడంలో వ్యాపారుల మొండివైఖరి వీడాలని 31డిసెంబర్ 20 23న జరిగిన అగ్రిమెంట్ ప్రకారం 1 జనవరి2024 నుండి అమలు కావలసిన నూతన రేట్లను కొంతమంది వ్యాపారులు అమలు చేయకుండా కార్మికుల శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు. ఈ అగ్రిమెంట్లో లోకల్ కార్మికులతో పాటు గత నాలుగు సంవత్సరాలుగా కొంతమంది బీహార్ కార్మికులు కూడా ఈ మార్కెట్ ను నమ్ముకుని జీవిస్తున్నప్పటికీ వారికి నూతన రేట్లు అమలు చేయకుండా లోకల్ వాళ్లను మరియు ఎప్పటి నుండో ఉంటున్నటువంటి బిహారి కార్మికులను సైతం వెళ్లగొట్టి కొత్తవారిని తీసుకొచ్చుకుంటామని కొంతమంది వ్యాపారస్తులు మేము తక్కువకే చేయించుకుంటాం మీకేం కడుపునొప్పి అంటు బెదిరింపులకు దిగుతున్నారని వారన్నారు బీహార్ కార్మికులు పనిచేస్తున్నటువంటి చోట లోకల్ కార్మికుల పని కోల్పోతున్నప్పటికీ సీజన్ రాగానే ఇబ్బంది ముబ్బడిగా బీహార్ కార్మికులని ఎలాంటి అనుమతులు లేకుండా బీహార్ కార్మికుల్ని ఎలాంటి అనుమతులు లేకుండా దిగుమతి చేసుకొని తమ ఇష్టానుసారంగా కార్మికులను ఇబ్బంది పెడుతూ వారి పొట్ట కొడుతున్నారని వారన్నారు. జనవరి ఒకటి నుండి అమలు చేయవలసిన రేట్లు అమలు చేయకుంటే కార్మికులతో ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికే అనేకసార్లు ఛాంబర్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డికి మొరపెట్టుకున్నప్పటికీ కొంతమంది వ్యాపారులు మొండి చేస్తున్నారని అన్నారు. వారి వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఈ విషయపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులకు తగు న్యాయం చేయాలని కోరారు కార్మికులకు రావలసిన డబ్బులు యధావిధిగా ఇవ్వనట్లయితే ప్రత్యక్ష ఆందోళనకు ఐ ఎఫ్ టి యు యూనియన్ పూనుకుంటుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న, కార్యదర్శి బండి రాజు, బీహార్ కార్మికులు సోహన్ యాదవ్, చందన్ కుమార్ యాదవ్, అస్లాక్ యాదవ్, హా దేశ్ కుమార్ యాదవ్, రాజ్ బలి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి






**- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో..**
**-కమిషనర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్య లతో కలసి హాస్పిటల్ పనుల ప్రగతి పై అధికారులతో సమీక్ష.**

వరంగల్ జిల్లా బ్యూరోతరంగాలు
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో ఆ శాఖ కమిషనర్, టిఎస్ఎంఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్య లతో కలసి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల ప్రగతిని అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా నగరంలోని ఎం జి ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికే ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న విభాగాలు, ఉపస్థితిలో ఉన్న ఈక్విప్మెంట్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోకి మార్పు చేసే విభాగాలు తదితర అంశాలను ఆయా ఆసుపత్రుల పర్యవేక్షకులతో వారు కూలంకషంగా చర్చించారు.ఈ సందర్భంగా కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులతో కలిసి కొనసాగుతున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.అనంతరం వారు ఎం జి ఎం ఆసుపత్రి లోని క్యాజువాలిటీ, పిడియాట్రిక్ విభాగాలను, కె ఎం సి లోని పి ఎం ఎస్ ఎస్ వై ఆసుపత్రి క్యాథ్ ల్యాబ్, డయాలిసిస్ విభాగాలను సందర్శించి ఎక్విప్మెంట్, అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఈఈ జితేందర్ రెడ్డి టిఎస్ఎంఐడిసి ఎస్ ఈ దేవేందర్, ఎం జి ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికే ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రుల పర్యవేక్షకులు చంద్రశేఖర్, నిర్మల, విజయలక్ష్మి, శ్రవణ్, గిరిధర్, సికేఎం ప్రిన్సిపల్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపల్ రాం కుమార్ రెడ్డి, ఎల్ అండ్ టి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా తూర్పు నియోజకవర్గంలో బిజెపి సన్నాహక సమావేశం





వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు
శుక్రవారం మధ్యాహ్నం బీజేపీ పార్టీ కార్యాలయం,కె ఆర్ గార్డెన్స్ ఎదురుగా, దేశాయిపేట్ రోడ్ లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశం అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్త అధ్యక్షతన, వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అధితిగా విచ్చేసిన కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటపల్లి వెంకటరమణ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 27 న జరిగిబోయే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటింగ్ లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధంగా బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలు జిల్లా నాయకులు అందరు కష్టపడాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రభారీలు గంగిడి కృష్ణ రెడ్డి, పి ఎల్ శ్రీనివాస్ కార్యాచరణ గురించి దశ దిశా నిర్దేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు సముద్రల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునరెడ్డి, కాసు శిల్ప, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మార్టిన్ లూథర్, మాదాసు రాజు, తాబేటీ వెంకట్, గోకె వెంకట్, జిల్లా నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, అధ్యక్షులు, బూత్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దాం

**- సిపిఐ నాయకులు**

తరంగాలు-వనపర్తి
పేద ప్రజల పక్షాన వారి హక్కులు, సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ వనపర్తి మండల కార్యదర్శి జె రమేష్ పిలుపునిచ్చారు. దివంగత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి ఈర్ల నరసింహ ప్రథమ వర్ధంతిని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి అనంతరం బిజినేపల్లి మండలం



వెలుగొండ గ్రామ సర్పంచ్ గా ఎంపీటీసీగా వైస్ ఎంపీపీ గా 38 ఏళ్ళు ప్రజా ప్రతినిధిగా పనిచేశారన్నారు. సిపిఐ సామాన్య కార్యకర్త గా రాజకీయ జీవితం ప్రారంభించి మూడుసార్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎదిగారన్నారు. వెలుగొండలో వ్యవసాయ కూలీ పెంపు కోసం, జీతగాళ్ల వేతనాల పెంపు కోసం, జిల్లాలో పేదల కు ఇళ్ల స్థలాలు ,ఇండ్లు, ప్రభుత్వ భూములు, మత్స్య కార్మికుల సంఘాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ప్రజల సమస్య ఎక్కడ ఉన్న అక్కడ ఆయన కనిపించే వారిని, దళిత, బడుగు ,బలహీన, మైనార్టీ వర్గాలకు కొండంత అండగా ఉండేవారన్నారు. ఎద్దు దాడిలో గాయపడి కాలక్రమైనా అనారోగ్యానికి గురై అసులుభాసారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే నిజమైన నివాళి కాగలదన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షులు పి. కళావతమ్మ, వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, నాయకులు కొండన్న, చిన్న వెంకటేష్, విష్ణు, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో లోక్ అదాలత్

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత**




తరంగాలు-వనపర్తి
జూన్ 8 న నిర్వహించనున్న లోక్ అదాలత్ ను పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లా కోర్టు కాంప్లెక్స్ నందు వనపర్తి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.ఆర్.సునీత ఆధ్వర్యంలో న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు సమావేశంను నిర్వహించారు.లోక్ అదాలత్ సందర్భంగా పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను సత్వరం పరిష్కరించుకొనేలాగా కక్షిదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి సహకరించి కేసులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సహాయపడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీసులకు సూచించారు. తరువాత న్యాయవాదులను కూడా కేసుల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి.రజిని, అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి. శ్రీలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# కురవి మండల పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశం

**-మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం**



తరంగాలు /కురవి
శుక్రవారం కురవి మండలం నల్లెళ్ల గ్రామంలో మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం అధ్యక్షతన పట్టభద్రుల ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో అంబటి వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని,రానున్న రోజుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని తెలిపారు.కావున నల్గొండ,- ఖమ్మం వరంగల్, పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్,ఎమ్మెల్సీ సమన్వయ కమిటీ సభ్యులు దయ్యాల శ్రీధర్, బట్టు ఉప్పలయ్య,బానోత్ రమేష్,పరిషబోయిన బిక్షపతి,బండి సంతోష్ కుమార్,దయ్యాల మనోజ్ కుమార్,కటకం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# విఠల్వాడీ పాఠశాలను బాగు చేయిస్తాం : కామారెడ్డి జిల్లా కలెక్టర్



తరంగాలు-పెద్దకొడప్ గల్
మండలంలోని విఠల్వాడీ పాఠశాలను జూన్ నెలలోగా బాగు చేయిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు మండలంలోని విఠల్వాడీ పాఠశాలను శుక్రవారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతు పాఠశాల పై కప్పు బాగాలేక వర్షపునీరు వస్తుందని స్థానికులు తెలిపారని, జూన్ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా పాఠశాల పైకప్పు తొలగిం చి రేకులు వేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటుగానే పాఠశాలలో తాగునీరు, పాఠశాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని అదికారులకు సూచించారు. రానున్న రోజుల్లో ఈ గ్రామంలో నూతన పాఠశాల నిర్మాణానికి నిధులు ఇస్తానని,వాటితో పాఠశాల ఆవరణలోపురాతన గదులను కూల్చివేస్ నూతనంగా నిర్మిస్తామని తెలిపారు.దీంతో పాటుగానే మండలంలో పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగు పర్చాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి విద్యాధికారి దేవిసింగ్, ఏఈ చందూ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగమణి తదితరులు పాల్గొన్నారు..

# సకాలంలో పాఠశాలల్లో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి.

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.**
**-జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి.**
**-20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి.**
**-ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.**
**-నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి.**







తరంగాలు /మహబూబాబాద్

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీ.ఎస్. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పునః ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. పతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్ఫాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు అవసరమైన టార్పాలను అందుబాటులో ఉంచామని, వాతావరణంలోని మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ద్వారా రైతులకు సమాచారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు,జడ్పీ సీఈవో నర్మద, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న,డి.ఏ.ఓ అభిమన్యుడు, ఆర్.అండ్ బి ఈ తానేశ్వర్,జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, డి యం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పనులను త్వరగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్




తరంగాలు-భీంగల్

ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనప కలెక్టర్ అంకిత్ సూచించారు. శుక్రవారం మండలంలోని కుక్కలు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పనులను మండల అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు అమ్మ ఆదర్శ పనులను పూర్తిచేసి పాఠశాలలను విద్యార్థులకు సౌలభ్యంగా ఉంచాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు నాణ్యమైనవిగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ కు సూచించారు. అదనపు కలెక్టర్ వెంటా ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపీవో నరసయ్య, ఏ ఈ మేఘన తదితరులు ఉన్నారు.

## వాసవి మాత జయంతి





తరంగాలు-అచ్చంపేట

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు వాసవి మాత అమ్మవారి జయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లుఅధ్యక్షులు కొరివి చంద్రశేఖర్. తెలిపారు అచ్చంపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాసవి మాత జయంతి ఉత్సవాలు శనివారం ఉదయం 6.30 నిమిషములకు. 102 దంపతులు 102 కలశం చెంబులతో మూలవిరాట్ ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహిస్తున్నట్లు అనంతరం అమ్మవారి కి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అనంతరం భోజనాల కార్యక్రమం తదుపరి సాయంత్రం 6 గంటలకు పురవీధుల్లోఅమ్మవారి గ్రామోత్సవం నిర్వహించి తదుపరి ఆలయ ఆవరణలో ఉన్న కోనేరులో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అవబృత స్నానం. నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు

## ఆనాడు మీకు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా...?

తరంగాలు/కేసముద్రం/



కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత విషయాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గురువారం రోజు బిఆర్ఎస్ నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ముందు రైతులకు ఏదో అన్యాయం జరుగుతున్నట్లుగా ధర్నా చేయడం సిగ్గుచేటు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చేయకపోవడం, చాలాసార్లు వర్షాలతో రైతులు పంట నష్టం పోయినప్పుడు ఒక పైసా ఇవ్వని మీరు , కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు దానికి మద్దతు పలికిన మీరా ఈరోజు రైతుల గురించి మాట్లాడేది, మీరు అధికారంలో ఉన్నప్పుడు దొడ్డ రకం వరిని పండించవద్దని బలవంతంగా రైతులను వ్యవసాయ శాఖతో చెప్పించి వ్యాపారస్తులను దొడ్డ రకం వరి ధాన్యం విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని బెదిరించింది నిజం కాదా, అప్పుడు రైతులు దొడ్డు రకం ధాన్యం అయితే దిగుబడి ఎక్కువ వస్తుంది సన్న రకం రాదు అని చెప్పిన ఆనాడు మీకు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా, ఈరోజు సన్నధాన్యానికి దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని మాట్లాడడం రైతులకు రుణమాఫీ చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉంది. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి తీరుతానని చెప్పడం మీకు తెలియదా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చి పార్లమెంటు ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లి చెప్పడం జరిగింది. దానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి మరి అధిక ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తెలియక కొత్తగా రైతుల కోసం అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం. మీరు నిరసన చేసినా చేయకపోయినా ఇది రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి రైతుల వెన్నంటి ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని రైతుల యొక్క సమస్యలన్నిటిని తీర్చే బాధ్యత తీసుకుంటుంది. 10 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది ప్రజా పాలన రైతు పక్షపాతిగా పరిపాలన చేస్తుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తగిన బుద్ధి ప్రజలు చెప్తారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కల్లెం శ్రీనివాస్ రెడ్డి, పోతుల రవి,లింగాల నేతాజీ, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కొనకటి మహేందర్ రెడ్డి, లాకావత్ బాలు నాయక్, కొనకటి యాకయ్య, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కొనకటి వెంకటరెడ్డి, కొనకటి ఐలయ్య పాల్గొన్నారు.

## వ్యతిగత దూషనలు మానుకొని విధానపరమైన సలహాలు ఇవ్వండి

**-కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్**

తరంగాలు-వనపర్తి



శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్,మున్సిపల్ చైర్మెన్ పుట్టపాక మహేష్ మాట్లాడుతూ సుమారు పది సంవత్సరాలు పరిపాలించిన బీఅర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన గ్యారెంటీ వడ్ల మద్దతు ధర,బోనస్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేసారు.బీఅర్ఎస్ ప్రభుత్వం అనవసర రాద్దాంతం చేస్తూ,ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ప్రతిపక్షం హెూదాలో ఉంటూ ప్రభుత్వంకు విధానపరంగా సలహాలు ఇవ్వాలని,వ్యక్తి గత దూషణలు చేయడం సబబుకాదన్నారు. బీఅర్ఎస్ పరిపాలన లో మున్సిపాలిటీ కార్యాలయం లో అడుగు అడుగున అభివృద్ధి చాటున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అభివృద్ధి పనులలో అవినీతి,డబుల్ బెడ్ రూమ్ పంపిణీలలో అక్రమాలు చోటుచేసుకున్నాయనీ,విచారణ జరిపి అర్హులకు అందేలా న్యాయం చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావాలి అమలు లో ఉన్నందున గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని,జూన్ ఆరు వ తేదీ తరువాత ఎన్నికల లో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసితీరుతామన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు వెంకటేష్,నక్క రాములు,సత్యం సాగర్,కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్,వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నవీన్ కుటుంబాన్ని ఆదుకోవాలి



**తరంగాలు-పెద్దవంగర**
విద్యుదాఘాతంతో ఇటీవల మృతి చెందిన జర్నలిస్ట్ తాళ్లపల్లి నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుని, చేయూతనందించాలని సీనియర్ జర్నలిస్టులు సుంకరి ఓంకార్, జాటోత్ దామోదర్ అన్నారు. శుక్రవారం కొరిపల్లి గ్రామంలో నవీన్ కుటుంబాన్ని సీనియర్ జర్నలిస్టులు రంగు లక్ష్మణ్, బారి విక్రమ్, జాటోత్ సుధాకర్, పెద్దవంగర నివాసి సుంకరి మురళీధర్ తో కలిసి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నవీన్ అకాల మరణం బాధాకరం అన్నారు. జర్నలిస్ట్ గా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన జర్నలిస్టులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాలతో రాష్ట్రంలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఇప్పటివరకు ఆదుకోవడం లేదని గుర్తుచేశారు. నవీన్ కుటుంబానికి వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ తాళ్లపల్లి మల్లేష్, స్థానిక నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**- తుమ్మల వెంకటరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు**



**తరంగాలు-గోవిందరావుపేట**
వరుసగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కోటగడ్డ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మల వెంకట్ రెడ్డి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ వరి పొలాలు మొత్తం పడిపోయి చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బ తిన్నదని ప్రతిరోజు భారీగా కురుస్తున్న వర్షాలకు పంటలు చేతికొచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.30000 రూపాయలు ఖర్చుపెట్టి కౌలు రైతులకు పెట్టుబడులు వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించాలని ఎకరాకు రూ.20000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అంతేకాకుండా వర్షంతో తడిసిన ధాన్యం మొలకెత్తిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు మిల్లర్స్ ఇది అవకాశం తీసుకొని రైతులు నష్టపరుస్తున్నారని పేర్కొన్నారు .వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారంఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో తీగల ఆదిరెడ్డి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అఖిలపక్ష రైతు సంఘం మండల అధ్యక్షుడు గొల్లల నర్సిరెడ్డి ,రైతులు కుంచాల తిరుపతిరెడ్డి, బైరి కొండల్ రెడ్డి, వేములవాడ సాంబశివరావు ,ఆలేటి తిరుపతి రెడ్డి ,తుమ్మల సుధాకర్ రెడ్డి ,ఏనుగ శేఖర్ రెడ్డి ,మట్ట సోమిరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన వేడుకల్లో మాజీ మంత్రి

**తరంగాలు-వనపర్తి**
విశ్వకర్మల ఆరాధ్యదైవం, కాలజ్ఞాన తత్వాలు జాతికి అందించిన మహనీయుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని వారికి పూలమాలలు సమర్పించి ఘనంగా ఆరాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు గొప్ప కాలజ్ఞానీ అని భవిష్యత్తు వివరించి లోకకళ్యాణం కోసం కృషి చేశారని అన్నారు జాతి,కులం మతం ప్రాంతం వర్ణం వంటివి లేవని అందరూ సమానమని అన్నారు గురుమిరెడ్డి లక్ష్మమ్మ,దూదేకుల సిద్దప్ప,హరిజన కుక్కన్న,బ్రాహ్మణ జయన్న వంటి అన్ని కులాల వారిని శిష్యులుగా తీసుకొని అందరూ సమానమని నిరూపించారు అని అన్నారు.వారు చెప్పిన విధంగానే కలియుగములో జరిగిందని అన్నారు.



**కార్యకర్తలకు అండగా ఉంటా**
**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**
నాగవరం గ్రామానికి చెందిన నాయిబ్రహ్మన ఆశపాల కృష్ణయ్య ఇటీవల మరణించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినందున మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి మేరకు పార్టీ నుంచి భీమా క్రింద 2లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఇట్టి చెక్ ను ఆయన భార్య నాగమ్మ కు స్వయంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ,నరేష్, సయ్యద్ .జమేల్, మోహన్,ప్రేమ్ కుమార్,కృష్ణయ్య,ఆంజనేయులు, ఎన్.రమేష్, జోహేబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**తరంగాలు-కల్వకుర్తి**
పిడుగుపాటుకు గురై మృతిచెందిన ప్రవీణ్ చారి (30) మరియు కల్వకుర్తిలో విద్యుత్ ఇనుప స్థంభం తగిలి మృతిచెందిన ఇంద్రానగర్ కుచెందిన రాము ((22) కుటుంబీకులను శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరంఇద్దరు మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి తక్షణ సహాయంగా 5వేల చొప్పున మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునేలా చర్యలు చేపడ్తామని భరోసానిచ్చారు.విద్యుత్ స్థంభంకు కరెంట్ సరఫరా .అయి నిండు ప్రాణం బలికావడం పట్ల ఎమ్మెల్యే సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాకాలం నేపధ్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తాండాలలో, వ్యవసాయ పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు

## ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాల్సిందే..

**-ప్రభుత్వానికి నర్సింహుల పల్లి గ్రామస్తుల అల్టీమేటం**
**- గ్రామస్తులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**



**తరంగాలు-బెజ్జంకి**
తమ గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ వల్ల భవిష్యత్తులో ఎవరి లాభాలు ఉంటాయో?ఎవరికి నష్టాలు ఉంటాయో? తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని..భవిష్యత్తు తరాల దృష్ట్యా పరిశ్రమ అనుమతులను రద్దు చేయాల్సిందేనని.. పరిశ్రమ వల్ల వాటిల్లే నష్టాలపై పూర్తి స్థాయిలో సందేహాలను నివృత్తి చేశాకే నిర్మాణ పనులు చేపట్టాలని మండల పరిధిలోని నర్సింహుల పల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామస్తుల సందేహాలను ప్రభుత్వాధికారులు,పరిశ్రమ యాజమాన్యాలు నివృత్తి చేయాల్సిన ఆవశ్యకత ఉండడంతో శుక్రవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో కలిసి నర్సింహుల పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఇథనాల్ పరిశ్రమను రద్దంటే రద్దు చేయాల్సిందేనని పలువురు గ్రామస్తులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి మొరపెట్టుకున్నారు.ఇతర ప్రాంతాల్లో నిర్మించిన పరిశ్రమలను సందర్శించి సందేహాలను నివృత్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తామని,గ్రామస్తుల డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకువేళ్తామని అదనపు కలెక్టర్ హామీనిచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు.ఎంపీటీసీ కొలిపాక రాజు,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ సుహాసిని, సూపరిండెంట్ అంజయ్య,అయా శాఖల అధికారులు, పలువురు గ్రామస్తులు హాజరయ్యారు.

## ధిక్కార కవితా సంపుటిని ఆవిష్కరించిన మాజీ మంత్రి

**తరంగాలు-వనపర్తి**



కవి వనపట్ల సుబ్బయ్య,సంగిశెట్టి శ్రీనివాస్ రచించిన మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయక కవితా సంపుటిని శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సమాజానికి మహానుభావుల చరిత్ర,వారు అనుసరిస్తున్న స్ఫూర్తిదాయక విధానాలు వెలుగులోకి తెస్తూ నేటి ప్రజలకు నైతికవిలువలు అందిస్తున్న వనపట్ల సుబ్బయ్య మరియు శ్రీనివాస్ లు అభినందనీయులని అన్నారు. పుస్తక పఠనం వల్ల విజ్ఞానంతో పాటు పదిమందికి ఆదర్శంగా నిలిచే నిర్ణయాలు తీసుకోవడానికి దోహద పడుతుందని మాజీ మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సమాజ విశ్లేషకులు టెలిఫోన్ బలరాం,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కుమార్,సురేందర్,చిట్యాలరాము,నరసింహ,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు: సల్మాన్ రెడ్డి

**- ప్రతిపక్ష పార్టీలు ధాన్యం కొనుగోలులో రాజకీయం..**



**తరంగాలు-వేములవాడ**
తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు..ప్రతిపక్ష పార్టీలు ధాన్యం కొనుగోలులో రాజకీయం చేస్తున్నారు..రైతులు ఎవరు అధైర్య పడవద్దని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి అన్నారు.శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తారని వెల్లడించారు. ఇప్పటికే ఫ్యాక్స్ పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు. ఇప్పటివరకు సుమారుగా 25 లారీలపైనే ధాన్యం బస్తాలు వెళ్లాయని తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని రైతులెవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు. ప్రతిపక్షాలు కొనుగోలు విషయాల్లో రాజకీయాలు చేస్తున్నారని అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. డిసిఓ బుద్ధ నాయక్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, ప్రతి గింజ కొంటామన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, ఎర్రం రాజు, నాగరాజు, కాస శ్రీను ,జడల రవి, ఎర్రం ఆగయ్య, ఇట్ల శీను, శేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి పాటుపడతా..


**తరంగాలు-మోర్తాడ్**



మోర్తాడ్ గ్రామ అభివృద్ధికి తర్వాత సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్చార్జి నాయకుడు సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోర్తాడ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు సునీల్ రెడ్డిని సన్మానించారు. మోర్తాడ్ గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామవతి కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేయగా తాను సొంత గ్రామంలో సకరించి గ్రామాన్ని అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తాను మోర్తాడ్ గ్రామంలోని నివాసం ఉంటున్నానని తన సొంత గ్రామంగా భావించి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు.

# ప్రభాస్ పోస్ట్‌పై అభిమానుల తర్జనభర్జలు

## ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్ల ఆసక్తి



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకి ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న 'కల్కి' సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. 'నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించు కుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లరే 'కల్కి 2898 ఏడీ. ఇందులో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తారల తళుక్కులు

## క్యాట్ వాక్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్య..ఊర్వశి రౌతాల



అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో మన తారలు తళుక్కుమన్నారు. ఇద్దరు తారలు తమ అందాల ఆరబోతతో ఆకట్టుకున్నారు. ఇందులో మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తళుక్కుమన్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆ బ్యూటీ క్యాట్‌వాక్ చేసింది. మెగాలోపోలిస్ ఫిల్మ్ కోసం ఆమె రెడ్‌కార్పెట్‌పై జిగేల్మన్నది. ఫాల్గుణి అండ్ షేన్ పీకాక్ డిజైనర్లు రూపొందించిన బ్లాక్ గౌన్‌లో ఐశ్వర్య దర్శనమిచ్చింది. గత రెండు దశాబ్దాల నుంచి కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య.. ఫిల్మ్ లవర్స్‌ను థ్రిల్ చేస్తూనే ఉన్నది. త్రీడీ మెటాలిక్ ఎలిమెంట్స్ ఉన్న మోనోక్రోమ్ గౌన్‌లో ఐశ్వర్య కనిపించారు. అయితే ఐశ్వర్య కుడి చేతికి ఇటీవల గాయమైంది. అయితే ఏ కారణం చేత ఆమెకు గాయమైందో తెలియదు. కానీ చేతి కట్టుతోనే ఆమె క్యాట్‌వాక్‌లో పాల్గొన్నది. ఐశ్వర్య కూతురు ఆరాధ్య కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో కనిపించింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, అదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమిచ్చారు. 77వ కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య క్యాట్‌వాక్‌లో పాల్గొనడం ఇది 21వసారి. ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొళయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి పాల్గొనింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, అదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.

# సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలోనూ దుమ్మురేపుతోన్న దేవయాని



సేవ్ ద టైగర్స్ లో హై ప్రొఫైల్ ఫెమినిస్ట్ లాయర్ గా నటించి ఆకట్టుకుంది అందాల భామ దేవయాని శర్మ. ఈ వెబ్ సిరీస్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందు కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించి మెప్పించింది. ఆకాష్ పూరి, కేతిక శర్మ నటించిన రొమాంటిక్ సినిమాలో ఆకాష్ ఫ్రెండ్ గా కనిపించింది. అలాగే మహివి రాఘవ్ దర్శకత్వంలో వచ్చిన సైతాన్ అనే వెబ్ సిరీస్ లో బోల్డ్ పాత్రలో నటించింది దేవయాని శర్మ. 2020లో భానుమతి రామకృష్ణ సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది దేవియాని. ఆ సినిమా పెద్దగా ఆకట్టుకోకపోయినా ఈ అమ్మడు అందరి దృష్టి ఆకర్షించింది. ఆతర్వాత రొమాంటిక్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. షైతాన్ వెబ్ సిరీస్ లో దేవయాని చేసిన క్యారెక్టర్ రఫ్ అండ్ బోల్డ్ గా ఉంటుంది. కానీ ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఓ రేంజ్ లో నటించి ఆకట్టుకుంది. దాంతో ఇప్పుడు ఈ అమ్మడికి మంచి ఆఫర్స్ వస్తున్నాయి. ఇక ఈ చిన్నదాని సోషల్ మీడియా చూస్తే షేక్ అవ్వాల్సిందే. అందాల ఆరబోతతో అదరగొడుతోంది దేవయాని శర్మ మత్తెక్కించే ఫోజులతో ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది ఈ హాట్ బ్యూటీ. కుర్రాళ్ళు ఈ ఫోటోలకు క్రేజీ కా మెంట్స్ చేస్తున్నారు

# బాలీవుడ్ నటుడితో మృణాల్ ఠాకుర్ ప్రేమాయణం.?



టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీయెస్ట్ హీరోయిన్ అంటే వెంటనే గుర్తొచ్చేది స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకుర్. చిన్నతనంలోనే బుల్లి తెర ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తనదైన నటనతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించింది. లవ్ సోనియా సినిమాతో ఎంట్రీ ఇచ్చి హృతిక్ రోషన్ సూపర్ 30 సినిమాలో హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత సీతా రామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్, జెర్సీ వంటి చిత్రాలతో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అయితే ఈ భామ బాలీవుడ్ హీరోతో ప్రేమలో పడినట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. హిందీ నటుడు సిద్ధాంత్ చతుర్వేదితో మృణాల్ ఠాకుర్ ప్రేమాయణం కొనసాగిస్తున్నారని కొన్ని రోజులుగా రూమర్స్ హల్‌చల్ చేస్తున్నాయి తాజాగా వీళ్లిద్దరు కలిసి ముంబయిలోని ఓ రెస్టారెంట్‌కి వెళ్లారు. అయితే రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మృణాల్ ఠాకుర్ సిద్ధాంత్‌కు హగ్ ఇవ్వడంతో పాటు చేతులు పట్టుకుని బయటకు నడుచుకుంటూ వచ్చింది. దీంతో వీళ్లిద్దరి మధ్య ఏమైనా ఉందా? అని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు మృణాల్ ఠాకుర్ సిద్ధాంత్ చతుర్వేది కలిసి సంజయ్ లీలా భన్సాలీ మూవీలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావడమే లేట్ అని బీ టౌన్ టాక్. అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన ఇన్‌సైడ్ ఎడ్జ్ వెబ్ సిరీస్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు సిద్ధాంత్ చతుర్వేది. ఐపీఎల్ బెట్టింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ వెబ్ సిరీస్ లాక్ డౌన్ సమయంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్ అనంతరం గల్లీ బాయ్ సినిమాతో సినిమాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత దీపికా పదుకొనేతో గెహ్రియాన్, కత్రినా కైఫ్‌తో ఫోన్ బుత్ సినిమాలో నటించి మెప్పించాడు.




# సూర్య 44 హీరోయిన్ ఫైనల్.. షూటింగ్ షురూ డేట్ ఇదే

అభిమానుల కోసం ఎలాంటి ప్రయోగాలు చేసేందుకైనా వెనుకాడని హీరోల్లో ఒకడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య . ఈ స్టార్ యాక్టర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న సినిమాల్లో కంగువ సినిమాలున్నాయి. శివ దర్శకత్వంలో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న కంగువ నుంచి పోస్టర్లు, గ్లింప్స్ రిలీజ్ చేసి అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్‌లో నటిస్తోన్న సూర్య 44లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న భామ ఎవరనే దానిపై నెలకొన్న డైలామాకు చెక్‌పడ్డది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అంతేకాదు జూన్ 2 నుంచి అండమాన్ ఐలాండ్‌లో షూటింగ్ మొదలుకానుంది. ఈ చిత్రానికి సైంధవ్ ఫేం సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందించనున్నాడు. తిరు, 24, పేటా చిత్రాలకు పనిచేసిన సినిమాటోగ్రఫర్ ఈ చిత్రానికి డీవోపీగా పనిచేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. సూర్య 44 పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని సూర్య హెూంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్టు సమాచారం

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**